


వార్డెన్ నుండి సోషల్ వెల్ఫేర్ డీడీ వరకూ తిరుగులేని జైత్రయాత్ర

# పటేల్ గారి మనవడు
# కస్తాల




ఈ తరం భారతీయుడు.. ఓ విలువైన సిద్ధాంత గ్రంథం ❁ సాంఘిక సంక్షేమంలో అలుపెరగని ప్రస్థానం ఆయన ప్రయాణం ❁ నిగర్వి, ప్రభుత్వోద్యోగులకు మార్గదర్శి ❁ బహుముఖ ప్రజ్ఞాశాలిలా ఎదిగిన కొండకొడిమ ముద్దుబిడ్డ ❁ పదవులకు వన్నెలద్దిన టీజీఓ అధ్యక్షుడు

వృత్తి ప్రభుత్వ ఉద్యోగం అయినా...క్షామం, దుర్భిక్షం జాడ్యం లేని పచ్చని పంటలు పండాలన్నదే ఆయన స్వప్నం.. ఆధునిక పద్ధతుల్లో పసిడి రాసులు పండిస్తే పేద ప్రజలు పస్తులుండే దుస్థితిని తరిమి కొట్టొచ్చని ప్రభుత్వ ఉద్యోగం రాక ముందు తానే స్వయంగా వ్యవసాయం చేసి ఇసుక నేలల్లో పసిడి రాసులు పండించి ఔరా అనిపించిన నేర్పరి ఆయన... అందుకే ఆయన ఓ విలువైన సిద్ధాంత గ్రంథం.. ఆధునికుల్లో ఆధునికుడు.. ప్రభుత్వ ఉద్యోగిగా తాను చేపట్టిన పదవులకు అలంకారంగా భాసిల్లిన ప్రతిభాశాలి..కష్టాలకు తలవంచని ధీశాలి..నిగర్వి, నిష్కామయోగి. ప్రభుత్వ ఉద్యోగిగా తన నిస్వార్థ సేవకు ఎన్నో ఉత్తమ సేవా పురస్కారాలు, మరెన్నో సత్కారాలు, అవార్డులు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయంటే అతిశయోక్తి కాదు. సాంఘిక సంక్షేమ శాఖకు పెద్దగా, వైరా మండలం కొండకొడిమకు ముద్దుబిడ్డగా, ఈ తరం భారతీయుడిగా, సొంత గ్రామస్తులు ముద్దుగా పటేల్ గారి మనువడు అని పిలుచుకునే సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కస్తాల సత్యనారాయణ. సాంఘిక సంక్షేమంలో అలుపెరగని ప్రస్థానం ఆయన ప్రయాణం.. మారుమూల పల్లె కొండకొడిమలో భూ స్వామ్య రైతు కుటుంబంలో పుట్టినా తన జీవితంలో ముప్పావు వంతు దళితులతోనే దళితుల సంక్షేమం కోసమే గడిపారు. 2025 ఆగస్టు నెలాఖరున తను ఉద్యోగం నుండి రిటైర్ అవుతున్న వేళ పటేల్‌గారి మనువడు సోషల్ వెల్ఫేర్ డీడీ కస్తాల సత్యనారాయణ జీవన ప్రస్తానంపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

వనం నాగయ్య, కెరటం న్యూస్

## పటేల్‌గారి మనువడు 'కస్తాల' ప్రస్థానం ఇదీ...

చుట్టూ పచ్చని పంటల పైరగాలులు, నిండు కుండల్లా అలరారే చెరువులు.. గ్రామం నడిబొడ్డున నిత్యం తెల్లవారు జామున సుప్రభాత సంగీతం వినిపించే ఆలయాల గోపురాలు... కల్మషం లేని స్వచ్ఛమైన, సహజమైన పల్లె వాతావరణం వైరా మండలం కొండకొడిమ గ్రామం సొంతం. ఈ గ్రామంలోనే కస్తాల వెంకటయ్య అనే పటేల్ గారు ఉండేవారు. నాడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలోనూ పాల్గొని అనేక విధాలుగా ఒక పక్క బ్రిటీష్ వాళ్లను, మరో పక్క నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నారు. ఆయన మనువడే ప్రస్తుతం ఖమ్మం సోషల్ వెల్ఫేర్ డీడీ కస్తాల సత్యనారాయణ. సత్యనారాయణ తల్లిదండ్రులు సూర్య నారాయణ (ఉపాధ్యాయుడు), రామతులశమ్మ. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో పెద్ద కుమారుడు కస్తాల నాగ కోటేశ్వరరావు. ఈయన డిగ్రీ వరకూ చదివి సురక్ష ఆగ్రో కెమికల్స్‌లో మేనేజర్‌గా 15 ఏండ్లు పనిచేశారు. అనంతరం తన ఉద్యోగానికి రాజీనామా చేసి కొండకొడిమ వచ్చి గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. వైరా మండలానికి టీడీపీ, టీఆర్ఎస్ పార్టీకి మండల అధ్యక్షులుగా అనేక ఏండ్ల పాటు పనిచేశారు. అనంతరం కల్లూరులోని కైలాష్ షుగర్ ఫ్యాక్టరీకి డైరెక్టర్‌గా పనిచేశారు. ఇక





సూర్యనారాయణ రెండో కుమారుడు వెంకటేశ్వరరావు వీఆర్ఓ నుండి డిప్యూటీ తహసీల్దార్ వరకూ అంచలంచెలుగా ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి నాడు టీజీఓ నేత ఏలూరి శ్రీనివాసరావు, నాటి టీఎన్జీఓస్ నేత కూరపాటి రంగరాజు సహకారంతో వీఆర్వోలకు ఇండ్ల ప్లాట్లు ఇప్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇక సూర్యనారాయణ ముద్దుల మూడో కుమారుడే మన స్టోరీలోని ముఖ్య పాత్ర కస్తాల సత్యనారాయణ. బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణించిన సత్యనారాయణ.. కస్తాల సత్యనారాయణ అంచలంచెలుగా ఎదిగారు. అటు వ్యవసాయంలోనూ, పంటల కొనుగోలు వ్యాపారంలోనూ, మరో పక్క ప్రభుత్వ ఉద్యోగిగానూ రాణించి ప్రస్తుతం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా, కీలకమైన సాంఘిక సంక్షేమ శాఖకు పెద్దన్న(డీడీ)గా పనిచేస్తున్నారు. అన్నింటా రాణించి తనలోని ప్రతిభను చాటుకున్నారు. కస్తాల ప్రాథమిక విద్యను స్థానికంగా కొండకొడిమ గ్రామంలో 1నుండి 5వరకూ పూర్తిచేశారు. అనంతరం 6నుండి 10 వరకూ రెబ్బవరం జడ్పీఎస్ఎస్‌లో పూర్తి చేశారు. కొత్తగూడెంలోని రామచంద్రా కాలేజీలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఒక పక్క డిగ్రీ చేస్తూనే మరో పక్క వెంకటరెడ్డి అనే ఉపాధ్యాయునితో కలిసి ట్యుటోరియల్‌ను నిర్వహించారు. ఉదయం కాలేజీకి వెళ్లే ముందు, సాయంత్రం కాలేజీ నుండి వచ్చిన తరువాత ట్యుటోరియల్‌లో పాఠాలు బోధించే వారు. అనంతరం బీఈడీని గుల్బర్గాలో, ఎంఏ ను నాగార్జున యూనివర్సిటీలో పూర్తి చేశారు.

### నెహ్రూ మాటలను నిజం చేసిన నిష్కామయోగి కస్తాల...

తొలుత చదువుపై అంతగా శ్రద్ధ చూపని కస్తాల 'పూలల్లో సువాసన, మనుషుల్లో యోగ్యత దాచినా దాగవు..' అని పండిట్ జవహర్ లాల్ చెప్పినట్టుగా పుట్టుకతోనే భూ స్వామ్య కుటుంబంలో పుట్టినందున తొలుత కస్తాల

### ప్రభుత్వ ఉద్యోగిగా పరిపూర్ణత సాధించారు...



కస్తాల సత్యనారాయణ తన శాఖకు విలువైన సేవలు అందించారు. ఎంతో నిబద్ధత ఉంటేనే ప్రభుత్వ ఉద్యోగంలో విమర్శలు లేకుండా విధులు నిర్వర్తించగలం. ప్రభుత్వ రంగంలోని ఎంతో కీలకమైన సోషల్ వెల్ఫేర్‌ను అభివృద్ధి పథంలో నడపడానికి అనేక మంది కలెక్టర్లతో కలిసి పనిచేశారు. కలెక్టర్ల అందరి ప్రశంసలు అందుకున్నారు. ఉద్యోగం అంటే విలువైన బాధ్యత అని కస్తాల నిరూపించారు.

**- అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్**

1988లో తాను డిగ్రీ సెకెండియర్ చదువుతున్న రోజుల్లోనే దగ్గర బంధువులైన తుమ్మలపల్లి జగన్నాథం, శాంతమ్మ దంపతుల ముద్దుల కూతురు వసంతతో కస్తాలకు వివాహం జరిగింది. కాగా గుల్బర్గాలో బీఈడీ పూర్తి కాగానే జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకున్నాడు. ఆశ్చర్యకరంగా కేవలం వారం రోజుల్లోనే ఆయనకు కాల్ లెటర్ వచ్చింది. ఈ క్రమంలోనే నాటి కలెక్టర్ లక్ష్మీ పార్థసారధి భాస్కర్ పనిచేస్తున్న సమయంలో సాంఘిక సంక్షేమ శాఖలో 07 సెప్టెంబర్ 1991లో వాజేడు మండలంలో వార్డెన్‌గా బాధ్యతల్లో చేరారు. ఇలా ప్రభుత్వ ఉద్యోగ ప్రస్థానానికి తొలి అడుగు పడింది. వాజేడులో రెండున్నర ఏండ్లు పనిచేసి 1993లో కామేపల్లి మండలం ముచ్చర్లకు బదిలీపై వచ్చారు. 2000లో

### కస్తాల జీవితంలో నవ 'వసంత'ం..

ఖమ్మం వికలాంగుల సంక్షేమ శాఖకు డిప్యూటేషన్‌పై పనిచేశారు. ఒక పక్క వార్డెన్‌గా చేస్తూనే కమ్యూనికేటివ్ రిలేటింగ్ అధికారి(సీఆర్ఓ)గా జిల్లా పోస్టును డిప్యూటేషన్‌పై పనిచేశారు. 2001లో ఖమ్మంలోని ఎస్సీ-ఏ హాస్టల్‌లో వార్డెన్‌గా, 2002లో గ్రేడ్ వన్‌గా బాధ్యతల్లోకి వచ్చారు. 2006లో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా వరంగల్ జిల్లా మరిపెడకు బదిలీపై వెళ్లారు. 2006 డిసెంబర్ నుండి 2007 జూలై వరకూ మరెపడలో పనిచేసి 2007లో ఏఎస్‌డబ్ల్యూఓ భద్రాచలం వెళ్లారు. 2007 నుండి 2012వరకూ అక్కడే పనిచేసి 2013, 14 కాలంలో కొత్తగూడెం ఏఎస్‌డబ్ల్యూఓగా పనిచేశారు. 2015లో జిల్లాల పునర్విభజన అనంతరం మధిర ఏఎస్‌డబ్ల్యూఓగా బదిలీపై వచ్చారు. 2017 నవంబర్‌లో సోషల్ వెల్ఫేర్ డీడీగా ఎఫ్ఏసీగా, 2018లో డీఎస్‌డబ్ల్యూఓగా, 2020లో డీడీగా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు తీసు కున్నారు. నాటి నుండి నేటి వరకూ సోషల్ వెల్ఫేర్ డీడీగా కొనసా గుతున్నారు. గతేడాది కిందటే టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రోత్సా హంతో తెలం గాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

సత్యనారాయణకు వ్యవసాయంపైన ఎక్కువగా మక్కువ ఉండేది. అందుకే సాగులో మెళకువలన్నీ చిరు ప్రాయంలోనే తెలుసుకున్నారు. ఇంట్లో పదిమంది పాలేర్లు, వంద వరకూ పశువులు, ఇల్లంతా కళకళలాడుతూ స్వచ్ఛమైన పల్లె వాతావరణానికి నిలువుటద్దంలా ఉండే ఆ ఇంటి వాతావరణంతో పాటు వ్యవసాయం అనేది ఊహ తెలిసిన నాటి నుండే కస్తాల మనసులో నాటుకుపోయింది. అందుకే ఆయన పొలంలో అరక పట్టి తన పాలేర్లకు సాటిగా అచ్చు తోలడం, గొర్రు ఎదపెట్టడం, పశువులకు ముట్టైతాళ్లు వేయడం, పగ్గాలు, మోకులు తదితర వ్యవసాయ ఉత్పాదక వస్తువులను రూపకల్పనలో గ్రామంలోనే ఒక ప్రత్యేకత సాధించారని నేటికీ ఆ గ్రామస్తులు చెపుతుంటారు. అంతేకాదు..వరి ధాన్యం, వేరుశనగ పంటల వ్యాపారం చేసి ఈ ప్రాంత రైతులతో ఆత్మీయ అనుబంధం ఏర్పరచుకున్నారు. కస్తాల సొంత మేనబావ గారైన మధిర మాజీ ఎమ్మెల్యే, ఉన్నత విద్యావంతుడు కొండబాల కోటేశ్వరరావు ఇదే కొండకొడిమ గ్రామానికి రెండు దశాబ్దాల పాటు గ్రామ సర్పంచ్‌గా విలువైన సేవలు అందించడం కూడా కస్తాల కుటుంబం రాజకీయాలతో అనుబంధం కలిగి ఉంది.

**పుట్టింది భూ స్వామ్య కుటుంబం ఉద్యోగమంతా దళితుల అభ్యున్నతి కోసం...**

పుట్టింది భూ స్వామ్య కుటుంబం, తండ్రి సూర్యనారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినా అయిష్టంగానే ప్రభుత్వ ఉద్యోగిగా మారిన కస్తాల సత్యనారాయణ తన ఉద్యోగమంతా దళితుల అభ్యున్నతికోసమే పనిచేశారు. ఈ మధ్య కాలంలోనే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళితబంధు పథకం పూర్తి నిర్వహణ బాధ్యతలను కలెక్టర్‌తో కలిసి కస్తాల సత్యనారాయణ విజయవంతంగా పూర్తిచేశారు. వేలాది మంది దళితుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున అందించే బృహత్తర కార్యక్రమంలో ప్రధాన బాధ్యతలు నిర్వర్తించి రాష్ట్ర స్థాయిలో పాలకులు, ప్రభుత్వ పెద్దల మన్ననలు అందుకున్నారు. గొర్రెల కొనుగోలు, 58,59 జీఓల ద్వారా ఇంటి స్థలాల క్రమబద్దీకరణ, మైనారిటీ ఈడీగా కూడా సేవలందించారు. సత్యనారాయణ సతీమణి వసంత తాను వివాహం జరిగిన తరువాతనే



ఇంటర్ నుండి పీజీ వరకూ పూర్తి చేసి ఆదర్శ గృహిణిగా నిలిచారు. సత్యనారాయణ, వసంత దంపతులకు ఇద్దరు (వంశీకృష్ణ, రాఘవేంద్ర) కుమారులున్నారు. పెద్ద కోడలు సుబద చార్టెడ్ ఎకౌంటెంట్ చదివారు. చిన్నకోడలు భవ్య పద్మావతి యూనివర్సిటీలో గోల్డ్‌మెడలిస్టుగా ప్రతిభ చాటుకు న్నారు. తన 34ఏండ్ల సోషల్ వెల్ఫేర్ శాఖలోని ఉద్యోగంలో ఏనాడూ ఫుడ్ పాయిజన్ అనే మాటకు తావులేక పోవడం తన అదృష్టమని, తన సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైందని కస్తాల గుర్తు చేసుకుంటారు.

**23సార్లు ఉత్తమ సేవా పురస్కారాలు...**

తన 34ఏండ్ల ప్రభుత్వ ఉద్యోగ ప్రస్థానంలో ఏకంగా 23 సార్లు ఉత్తమ సేవా పురస్కారాలు దక్కించుకున్నారు. ఒక్కో కలెక్టర్, మంత్రి నుండి మూడేసి సార్లు సేవా పురస్కారాలు అందుకుని తన ఉద్యోగానికి వన్నెతెచ్చారు. మంత్రులు తుమ్మల, భట్టివిక్రమార్క, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావ్ గౌడ్ సహా కలెక్టర్లు గిరిధర్, ఉషారాణి, శ్రీనరేష్, సిద్ధార్థ జైన్, శశిభూషణ్ కుమార్, డీఎస్ లోకేష్‌కుమార్, నాగేశ్వరరావు, ఆర్వీ కర్ణన్, వీపీ గౌతమ్, ముజామిల్ ఖాన్, ప్రస్తుత కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సహా పలువురి నుండి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం విశేషం. దీంతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ప్రత్యేక శ్రద్ధతో వందలాది మందికి ప్రభుత్వం తరపున శిక్షణ ఇప్పించి పలువురిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దారు. ఇలా ఒక్కడి ఉద్యోగంతో అనేక మంది దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన కస్తాల సత్యనారాయణ ఈ నెలాఖరున తన ఉద్యోగానికి విరమణ చేయనున్నారు. కాడి, మేడి, పాడి అనేవి పల్లెల బతుకుల్లో ఉండాలని అప్పుడే వ్యవసాయంలో పండుగలా ఉంటుందని కలలు గన్న కస్తాల తన ఉద్యోగ జీవితంలోనూ దళితుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు.

**కస్తాల గారు విలువైన సిద్ధాంత గ్రంథం...**



కస్తాల సత్యనారాయణ గారు సోషల్ వెల్ఫేర్ డీడీగా, టీజీఓ అధ్యక్షులుగా, జిల్లాకు అందించిన సేవలు మరువలేనివి. ఆయనతో ప్రయాణం మా లాంటి వారికి ఎందరికో ఒక మార్గదర్శి. ఒక్కమాటలో చెప్పాలంటే కస్తాల గారు ఒక విలువైన సిద్ధాంత గ్రంథం. ఆయన జీవితంలో సగం ఎస్సీ సంక్షేమ శాఖకు త్యాగం చేశారు. ఆయన నుండి ఎంతో నేర్చుకున్నాం. ఆయన సేవకు దక్కిన పురస్కారాలే ఆయన పనితీరుకు గీటురాళ్లు. ఆయన నిబద్ధత ఒక ఆదర్శం.

**- కోటపాటి రుక్మారావు,**
**టిహెచ్‌డబ్ల్యూఓస్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు**







